

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 10 డిసెంబర్ 2024 8 పేజీలు




# సాదా బైనామాలకు మోక్షం..!








- కొత్త రెవెన్యూ చట్టంతో రైతుల సమస్యలకు సత్వర పరిష్కారం
- హక్కులు లేక సాదాబైనామా దారుల ఇబ్బందులు

2లో

**సూర్య నిజామాబాద్ బ్యూరో**

కొత్త రెవెన్యూ చట్టం తో రైతుల పలు సమస్యలకు సత్వరం పరిష్కారం లభించనుంది. ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టంను ప్రవేశపెట్టడానికి ఇటీవల అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో అన్ని వర్గాలతో అభిప్రాయ సేకరణ చేసింది.ఈ నేపథ్యంలో ధరణి పోర్టల్లోని వివిధ సాంకేతిక సమస్యలతో పాటు గతంలో తెల్ల కాగితాలపైన రాసుకొని భూముల కొనుగోలు చేసిన రైతుల సాదాబైనామా దరఖాస్తులకు సైతం మోక్షం కలుగనుంది.

### ఆశీర్వదించి - అవకాశమిస్తే

## చట్ట సభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తా

- మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి
- బాన్సువాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం



**సూర్య బాన్సువాడ**

ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... సోమవారం బాన్సు వాడ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలసి ప్రచారం నిర్వహించారు...రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీమెజారిటీ తో గెలిపించాలని కోరారు...ఈ సందర్భంగా (మిగతా 2లో)



## ప్రజావాణికి 95 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన (మిగతా 2లో)



## రాజంపేటలో ప్రజావాణి కార్యక్రమం..

**సూర్య రాజంపేట**

సోమవారం రోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజంపేట మండలానికి సంబంధించిన ఐదు ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాల్సిందిగా అధికారులకు (మిగతా 2లో)



# వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన నిధులు ఇవ్వాలి

## రైతంగా సమస్యలు పరిష్కరించాలని 18న జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయండి

### -AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

**సూర్య ఇందూర్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. ఎన్నికల లో వారికి ఇచ్చిన హామీలను అమలుకు కాలయాపన చేస్తున్నారు. నమ్మిన రైతన్న గాని నట్టేట్లా ముంచుతున్నారు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతుంది. పుట్టెడు కష్టాలతో అప్పులు చేసి వేసిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులపాలవుతున్నారు. అన్నదాతల ఆవేదనలు పాలకుల చెవికెక్కడం లేదు వ్యవసాయ అనుబంధ రంగలైన పాడి పరిశ్రమ, గొర్రె మేకల,మత్స్య శాఖలకు తదితర రంగాలకు తగిన నిధులు కేటాయించక అ రంగాల రైతులు కాంట్రాక్ట్, మధ్య దళారుల మోసలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన నిధులు కేటాయించాలని, తగిన రుణాలు అందించి వీరి అభివృద్ధికై తోడ్పడాలని, రైతంగా సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం AIKMS జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తేదీ 18-12-2024 న జిల్లా



కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద రైతు ధర్నా నిర్వహించుతున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య తెలిపారు. తేదీ 9-12-2024న జిల్లా కేంద్రంలో గల ద్వారక నగర్ IFTUకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడినారు. కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖిత పూర్వ హామీలను అమలు చేయాలని, విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించాలని, రైతు ఉద్యమ సందర్భంలో రైతులపై మోసపడిన కేసులను ఎత్తివేయాలని, ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని,MSP మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని ఆమోదించాలని, హర్యానా నుండి ఢిల్లీ కేంద్రానికి వస్తున్న రైతులపై నిర్బంధ కాండను ఆపివేయాలని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం వారికి కౌలు కార్డులు అందించాలని, వారికి అన్ని రకాల పథకాలు అమలు జరపాలని, 2 లక్షల రుణ మాఫీ చేయాలని, బోనస్ అన్ని రకాల పంటలకు ఇవ్వాలని వారన్నారు. జిల్లాలో మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని.NCSF సారంగాపూర్ ఫ్యాక్టరీ తెరిపించి దాని వెల్లం కేంద్రంగా మర్చాలని అన్నారు. జిల్లాలో అసైన్డ్ భూములకు నేటికి వేల ఎకరాలకు డిజిటల్ పాస్ బుక్కులు రాలేవని,ధరణి సమస్యలను పరిష్కారం చాలని తదితర డిమాండ్ ఈనెల 18న జరిగే రైతు సదస్సులో, రైతులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని భూమయ్య కోరారు. ఈ సమావేశంలో AIKMS జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు సాయిలు,అగ్గు ఎర్రన్న, బాబురావు, బుచ్చన్న,గంగారం,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**సూర్య రాజంపేట**



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 79వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాజంపేట మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే. వీరన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారావు, కటికే బాలాజీ, మాజీ వార్డు సభ్యులు ఇమ్రాన్ అలీ, సాయిబాబా, గ్రామ యూత్ అధ్యక్షుడు ముస్తాక్ అలీ, శ్రీరామ్ సురేష్, సీనియర్ నాయకులు షాదుల్, తొడెంకల సిద్ధరాములు, ఎస్సీ నాయకులు దొబ్బల భీమయ్య, కొలుపుల బాలరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండల నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఒకరినొకరు కేకును తినిపించుకొని సోనియా గాంధీకి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల అధ్యక్షులు ముత్యాల రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల ఆకాంక్షలను నెరవేర్చిన రోజున జన్మదిన వేడుకలు జరుపుకోవడం చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ తల్లిగా భావించే మా నాయకురాలు జన్మదిన వేడుకలు మా చేతుల మీదుగా జరుపుకుంటునందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో అడిగే స్వేచ్ఛగాని ప్రశ్నించే వారిపై నిర్బంధాలు పెట్టి ఒక నియంత పాలన కొనసాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు స్వేచ్ఛగా బ్రతికే అవకాశం లభించిందన్నారు. ప్రజా పాలనలో ప్రజలే యజమానులుగా వ్యవహరించే స్థాయిలో ప్రస్తుత ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం పై కొందరు నోరు పారేసుకుంటున్నారని అన్నారు. విమర్శలకే ప్రాముఖ్యత చూపుతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కు భూమన్న, వై శ్రీ, గిర్మాజి గోపి, మహిపాల్, నవీన్, రంజిత్, పరస దేవన్న, కత్తి ముత్యన్న, ఇంతియాజ్ సల్మాన్, మనోజ్, ఆనంద్, నసీర్, కుంట శ్రీనివాస్, కడపటి రమేష్, నాగభూషణం, సతీష్, ఏనుగుమోహన్, జమాల్, పెండెం శ్రీను, శెట్టిపల్లి నవీన్, శివారెడ్డి, శంకర్, ఎల్లాల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ సేవలను రాష్ట్ర ప్రజలు మరువరు

**సూర్య- బిక్కనూర్**



నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎప్పటికీ మర్చిపోలేరని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమవారం ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో కేకు కట్ చేసి విద్యార్థులకు పండ్లు పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు వినోద్ గౌడ్,వీడిసి ఉపాధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి శశికుమార్,రమేష్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగర్తి రమేష్ రెడ్డి,బాల్ రెడ్డి,జైపాల్ రెడ్డి మల్లారెడ్డి,రామ్ రెడ్డి,పెరక రాజు,రాకేష్,క్రాంతి, ధర్మ స్వామి,గంగాధర్,లింగం,స్వామి,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా పాలన కరపత్రాల పంపిణీ

**సూర్య మోర్తాడ్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మైనారిటీ సెల్ విభాగం ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలపై ముద్రించిన కరపత్రాలను జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నసీర్ చేతుల మీదుగా ఆవిష్కరించి ప్రజలకు అందజేశారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో కరపత్రాలను పంచుతూ ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాల పనితీరు మునుముందు అందించనున్న ఫలాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం నసీర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే అది నెరవేరిచే వరకు కష్టపడుతుందన్నారు. కేవలం ప్రజల సంక్షేమమే ప్రాధాన్యతగా తీసుకొని ఇప్పటికే హామీ ఇచ్చిన వాటిలో కొన్ని పూర్తిస్థాయిలో నెరవేర్చడం జరిగిందన్నారు. ఇదివరకే రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేసి చరిత్ర సృష్టించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇకముందు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అందేలా వారి కళ నెరవేరేలా ప్రణాళికలు సిద్ధం చేసి అందరికీ న్యాయం జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. కరపత్రాల ద్వారా ప్రజా పాలనపై పూర్తి సందేశాన్ని పొందుపరిచినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సామాన్యుడికి సైతం అర్థమయ్యేలా ముద్రించి వాస్తవాలను అందులో చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ అధ్యక్షులు అర్షద్, మైనార్టీ సెల్ గ్రామ అధ్యక్షులు పతే మొహమ్మద్ తో పాటు మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

**సూర్య బీర్కూర్**



మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను సోమవారం రోజు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించారు. మాజీ మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లికొండ సాయిబాబా తల్లి పోచవ్వ మరణించడంతో వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతేకాకుండా మాజీ ఎంపీటీసీ సావిత్రి భర్త సీనియర్ నాయకులు డికొండ మురళి గత కొన్ని రోజులుగా అనారోగ్యం భారిన పడటంతో వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏదైనా అవసరముంటే తనను సంప్రదించవలసిందిగా కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శశికాంత్, కొరిమే రఘు , పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**సూర్య మాక్లూర్**



పోయిన సెల్ ఫోన్ ను వెతికి పట్టుకున్న పోలీసులు సోమవారం బాధితునికి అప్పగించారు. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజేష్ కుమార్ మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామంలో సెల్ ఫోన్ పోయిందని గత నెలలో మాక్లూర్ ఠాణాలో పిర్యాదు చేయడం జరిగింది. వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుడి పేరు,చిరునామా,గుర్తింపు పత్రం,ఓటీపీ కోసం ఫోన్ నంబరు ను ఫిర్యాదులో పొందుపర్చాలని సూచించారు. ఆయా వివరాలతో పోర్టల్లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి,ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఐఎంఈఐ నంబరు సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**సూర్య కామారెడ్డి / రాజంపేట**

రాజంపేట మండలంలోని పొందుర్తి జాతీయ రహదారి 44 పై ఆదివారం రాత్రి ఒకరు మృతి చెందారు. పెట్రోల్ పంపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొనడంతో మహమ్మద్ ఆరిఫ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దేవునిపల్లి ఎస్సై రాజు సంఘటన స్థలానికి పరిశీలించి విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న పొందుర్తి గ్రామస్తులు సోమవారం ఉదయం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ రోడ్డు పక్కన దా భాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవునిపల్లి ఎస్సై రాజు గ్రామస్తుల వద్దకు చేరుకొని దాబాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

**సూర్య- బిక్కనూర్**



రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జాతీయ రహదారిపై నేషనల్ హైవే అథారిటీ, స్థానిక గ్రామ పంచాయతీ పర్మిషన్ లేని దుకాణాలకు నోటీసులు జారీ చేశారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలను నేషనల్ హైవే అథారిటీ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, సిబ్బంది ఉన్నారు

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్లోని సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్ యూ విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ విద్యార్థుల తల్లిదండ్ రులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హాస్టల్లు అన్నీ కూడా కొత్త పుంతలు తొక్కుతాయి హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి మూకుమ్మడిగా అద్దె భవనాలలో కూడా రెసిడెన్షియల్ హాస్టల్ లను ప్రారంభించడం జరిగింది. ఇలా అద్దె భవనాలలో కొనసాగుతున్నటువంటి హాస్టల్లో ఒకటి బీబీపేట మండల కేంద్రంలో ఉన్నది ఇందులో 250 కెపాసిటీ ఉన్నటువంటి అద్దె భవనంలో నాలుగు వందల 30 మంది విద్యార్థులు ఉంటున్నారు విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకుండా మరుగు




దొడ్లు లేకుండా వాటికి సరైన డోర్స్ లేకుండా కిటికీ కూడా డోర్స్ లేకుండా ఉండడం వలన వర్షం పడినప్పుడల్లా కిటికీలో నుంచి వర్షం క్లాస్ రూమ్ లోకి రావడం వలన ఆ వర్షానికి బట్టలు తడిసిపోవడం రాత్రులు నిద్ర లేకుండా మేలుకొని కూర్చోవడం ఇలాంటి ఇబ్బందులు పడుతున్నారని మా పిల్లలు మాకు ఫోన్ చేసి చెప్పడం వలన మేము స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు ఆర్సిఓకి ఎన్నిసార్లు విన్నవిం చుకున్న ఆ పిల్లల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అందుకోసమని మా పిల్లల భవిష్యత్తు బాగుం డాలని విద్యార్థుల సమస్యల నుంచి బయటపడాలని దీనికి కొత్త భవనమే సరైన మార్గం అందుకోసమని కొత్త భవనంలోకి విద్యార్థులు మారితే వారికి సరిపడా తరగతి గదులు నిద్రపోవడానికి ఉండవలసిన గదులు పాఠశాలకు ఉండాల్సిన క్రీడా ప్రాంగణం అన్నీ ఉంటాయి కాబట్టి మా పిల్లలు అన్నింటిలో రాణిస్తారు అని పేరెంట్స్ గా మేము కోరుకుంటాము ఇప్పుడు ఉన్నటువంటి భవనంలో కనీసం క్రీడా ప్రాంగణం లేదు పిల్లలకు కావలసినటువంటి పాఠశాలకు సంబంధించిన ప్రాంగణంలో కూడా ఆ భవనం కనిపించడం లేదు అందుకని కొత్త భవనానికి మార్చి మా పిల్లలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము లేకపోతే మేము మా పిల్లలు అందరం కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట బయట ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరిం చారు అలాగే పిల్లలని కూడా వసతి గృహానికి పంపించకుండా ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయం ఎదుట బయటయిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కరుణ లావణ్య సోనీ సుజాత భారతి రాజు స్వామి శ్రీనివాస్ మొగిలయ్య రాములు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి ద్రోణావల్లి సతీష్, కాంత్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పోగు పాండు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న కార్యకర్త తల్లిని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బయగోని రాము తల్లి కి అనారోగ్యంతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆసుపత్రి వెళ్లి సిబ్బందితో సదరు డాక్టర్ జావిద్ తో మాట్లాడారు .అలాగే డాక్టర్ రవీంద్ర మోహన్ తో చరవాణిలో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు .ఆయన వెంట మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, సాయిబాబా, రవి, నవీన్ వున్నారు.

## ఆలయ భూమిపూజ పాల్గొన్న బిజేపీ కార్యదర్శి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని సోమర్పేట్ బైపాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న దత్తాత్రేయ ఆలయ నిర్మాణ పూజ కార్యక్రమానికి సోమవారం బిజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, బారాస యువనాయకులు దయా కర్, నాయకులు, భక్తులు పాల్గొన్ని దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వారితో పాటురాజులు,సంగారెడ్డి ,నిరంజన్ రెడ్డి, ఆంజనేయులు, సాయి రెడ్డి, బుడిగేల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ ఎంవో బాధ్యతల స్వీకరణ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారిగా డాక్టర్ సయ్యద్ అజ్మల్ నైమన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డాక్టర్ కి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం మాణిక్ భండారు చెక్క వద్ద సోమవారం మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ అశోక్,కాంగ్రెస్ నాయకు లు పురుషోత్తం,పిర్సింగ్ నాయక్, విండో ఉపాధ్యక్షుడు శేఖర్,జైల్ సింగ్,లింగన్న,సికిందర్, సతీష్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట మండలానికి చెందిన 5 కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్,తాండూర్ సొసైటీ అధ్యక్షులు అకిడి గంగారెడ్డి , ప్రధాన కార్యదర్శి కిష్టయ్య,మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,ఎల్లారెడ్డి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్,ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్, ఆరిఫ్,మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, నాయకులు, నర్సింహా రెడ్డి, పర్వత్ రావు , గోపాల్ ,గణేష్, షాహెద్ పాష, ఫారూక్, కలీం, మసూద్,స్థానిక రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యోగ మ్యాట్ల వితరణ

**సూర్య మాక్లూర్**



మండలంలోని మదన్ పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ మ్యాట్లు వితరణ చేయడం జరిగింది. ఇట్టి యోగ మ్యట్లను బోర్గం (కే) గ్రామ ఉపాధ్యాయులు కృష్ణారావు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల,నారాయణ రెడ్డి, పీఆర్టీయు మండల అధ్యక్షుడు గడ్డం నగేష్ రెడ్డి,ఉపాధ్యాయులు ఇందిర,తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ మందిర భూమి పూజలో మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో దత్తాత్రే య 40వ వార్షిక దత్త జయంతి సందర్భంగా (బర్దిపూర్) సిద్ధప్ప స్వామి చేతుల మీదుగా నూతన గుడి నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, సొసైటీ డైరెక్టర్ గంగారెడ్డి, అన్నసాగర్ గ్రామ యూత్ అధ్యక్షులు నజీర్, హైమద్ పాషా, నిజ్జన మహేందర్, అశోక్ రెడ్డి, నవీన్ (చిన్న) తదితరులు ఉన్నారు.

## డయల్ 100కు కాల్ చేస్తూ న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య- నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలోని బినోల గ్రామానికి చెందిన బోసి హన్మాన్లు గత శుక్రవారం మద్యం సేవించి డయల్ 100 నెంబర్ కు పదేపదే ఫోన్ చేసి న్యూసెన్స్ చేయగా కేసు నమోదు చేసి సోమవారం కోర్టులో హాజరుపరచగా రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 నంబర్ కు కాల్ చేయాల్సి ఉండగా పదే పదే ఫోన్ చేసి న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## భూ వివాదం న్యాయం చేయాలని బాధితులు ఆవేదన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం బసన్నపల్లి గ్రామానికి చెందిన ఎస్సీల భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, బాధితులు వేముల మహేందర్, వేముల గంగారం, వేముల రాజయ్య తెలిపారు. వీరి ప్రకారం, రాజంపేట గ్రామ శివారులో సర్వే నెంబర్ 577లో గల 11 ఎకరాల 4 గుంటల భూమి 1978–79 సంవత్సరాల నుంచి తమ తాత ముత్తాతల పేర్ల మీద ఉన్నదని పేర్కొన్నారు. అయితే, 2014–15 సంవత్సరాల్లో అదే గ్రామానికి చెందిన కాటిపల్లి ఎల్లారెడ్డి, హన్మారెడ్డి, లక్ష్మి, వెంకట్ రెడ్డి తమ పేర్లపై పహానిలో మార్పులు చేసి, ఆ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అప్పటి అధికారుల నిర్లక్ష్యం, అక్రమ లావాదేవీల వల్ల తమకు న్యాయం దక్కలేదని తెలిపారు. బసన్నపల్లి గ్రామ ప్రజలందరికీ పహానిలో ఎస్సీల పేర్లు ఉన్న విషయం తెలిసిందేనని, కానీ అక్రమ మార్పుల ద్వారా ఈ స్థితి ఏర్పడిందని బాధితులు పేర్కొన్నారు. ఇప్పుడు న్యాయం చేయాలని కోరుతూ, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తమ భూమిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని గమనించి చొరవ తీసుకొని న్యాయం చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## చిరుత పులి దాడిలో దూడ మృతి

### పంచనామా నిర్వహించిన అటవీ అధికారులు.

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రైతు చిమ్మ సత్యనారాయణ కు చెందిన దూడపై ఆదివారం పులి దాడి. చేసిందని తెలిపారు, వివరాల్లోకి వెళ్ళగా తిమ్మాపూర్ గ్రామంలోని చిమ్మ సత్యనారాయణ ప్రతి రోజు తన పొలం వద్ద బర్రెలను కట్టివేసేవాడని రోజు లాగే ఆదివారం కూడ అలాగే అలాగే కట్టివేసి వచ్చాడు రాత్రి 8 గంటల ప్రాంతంలో బర్రెలు కట్టేసి ఇంటికి తిరిగి రాగా సోమవారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో పొలం కి వెళ్లి చూడగా దూడ మరణించి ఉన్నది ఈ విషయం ఫారెస్ట్ అధికారులకు తెలియపరచగా హుటాహుటిన అధికారులు వచ్చి చూడగా చిరుత పులి దాడి వల్ల మరణించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మరణించిన దూడకు పంచనామ నిర్వహిం చినట్లు శ్రీనివాస్ నాయక్ చరవాణిలో తెలిపారు.

# ఎల్లారెడ్డిలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**- సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పరని, అందుకు నిదర్శనమే తెలంగాణ ఏర్పాటు.**



**సూర్య ఎల్లారెడ్డి 05**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఆధ్వర్యంలో సోనియాగాంధీ కి ఘనంగా పాలాభిషేకం చేశారు సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని . ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, నాయకత్వంలో శాసనసభ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం. కాంగ్రెస్ అగ్రనేతల మాటలు విశ్వసించి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది పూర్తయ్యింది. అని అన్నారు , అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం, లు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యింది. రైతు రుణమాఫీ హామీ సైతం దాదాపుగా పూర్తయ్యింది. రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ సైతం నెరవేర్చాలని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే తప్పే వ్యక్తులు కారు. ఒక రాష్ట్రంలో పార్టీకి, తమకు నష్టం జరుగుతుందని తెలిసిన తెలంగాణ ఏర్పాటు హామీని వారు నిలబెట్టుకున్నారు. హామీల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. అని ఆగ్రహం వ్యక్తం చేశారు, తెలంగాణ ప్రజలెవ్వరూ ప్రతిపక్ష నేతల మాటలు నమ్మవద్దని కోరారు. తెలంగాణ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ . సోనియా గాంధీ పుట్టిన రోజు నాడే సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్, ఉషా గౌడ్, మాజీ ఎంపీటీసీ శకావతలి, కాంగ్రెస్ నాయకులు, నాగం గోపికృష్ణ, ఎన్ ఎస్ వి ఐ నాయకులు నాగం శ్రీనివాస్, సంఘని పోచయ్య, శ్రీనివాస్ , ఆశ మోళ్ల సాయిబాబా, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, లింగంపేట్-1**



లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల ప్రజల తెలంగాణ కోరికను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి నెరవేర్చిన దేవత సోనియమ్మని కొనియాడారు. అనంతరం ఆమె జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ ఆస్పత్రి, జీవదన వృద్ధాశ్రమంలో పండ్లను పంపీని చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు, మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, మోతే సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి రామ్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు సుప్పాల రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్, ఏదుల్, అట్టెం శ్రీను, జక్సాని రవి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**సూర్య రాజంపేట**




ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు రాజంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ నేతలు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, గ్రామాల అధ్యక్షులు పాల్గొని ఘనంగా నిర్వహణ చేశారు. పార్టీ సభ్యులు సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

## వానరానికి అంత్యక్రియలు

**సూర్య -నవీపేట్**



మండల కేంద్రంలో గల రాం మందిర్ గల్లీలో సోమవారం విద్యుత్ షాక్ తో వానరం మృతి చెందిన విషయం తెలుసు కున్న కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో వాన రానికి అంత్యక్రియలు నిర్వహించారు. సాటి మనుషులు చనిపోయిన నాకెందుకులే అని అనుకునే ఈ రోజుల్లో వాన రానికి అంత్యక్రియలు నిర్వహించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నవీన్, అశోక్, గణేష్, అమర్, పవన్, జై సింగ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కలను సహకారం చేసిన గొప్ప నాయకురాలు

**సూర్య రెంజల్**



తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దాల కలను సహకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలో సోనియా గాంధీ 78వ జన్మదిన పురస్కరించుకోని కేకులు కట్ చేసి, పాఠశాలను విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, మన దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. సోనియా గాంధీకి మరొక్కసారి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబాగౌడ్, సిహెచ్ రాములు, గుజ్జల సాయరెడ్డి, జావిదొద్దిన్, ధనుంజయ్, ఇంద్రారెడ్డి, డైరెక్టర్ కుర్మ శీను, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షులు, ఎం ఎల్ రాజు సురేందర్ గౌడ్, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు కార్తిక్ యాదవ్, గైని కిరణ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్, రవి, నరసయ్య, సాయ గౌడ్, నిర్మల, కృష్ణ, సురేష్, ఖురేషి, సల్మాన్, సాయిలు, సమీ, సద్దాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేత

**సూర్య రెంజల్**



మండలంలోని బోర్గం గ్రామంలో ఉన్నటువంటి తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ కు వినతి పత్రాన్ని అందజే శారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామంలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య తో కలిసి గ్రామానికి చెందిన పలువురు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజుల నుండి త్రాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రతమవుతుందని దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలోని ప్రజలకు త్రాగునీటి సమస్య తీరాలంటే బోరు మోటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. వినతి పత్ర సమర్పణలు ఎమ్మార్పీఎస్ నాయకులు పోశెట్టి, మోహన్, గ్రామస్తులు తదితరులున్నారు.

## దత్తాత్రేయ ఆలయ భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని సోమ ర్పేట్ బైపాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న దత్తాత్రేయ ఆలయ నిర్మాణ పూజ కార్యక్రమానికి సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శ్రీనివాస్ నాగం, సృజన్ గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పొగ మంచుతో కప్పిన లింగంపేట్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలం కేంద్రంలో వివిధ గ్రామాల్లో సోమవారం ఒకరికి ఒకరు కనిపించకుండా పొగ మంచు కప్పేసింది. ఉదయం 8 గంటలైనా పొగ మంచు తేరుకోకపోవడంతో రహదారి పై వెల్లె వాహనాలు చీకట్లో లైట్లు వేసుకుని వెల్లినట్లు లైట్లు వేసుకొని వెళ్లాయి. రోడ్ల పైన వాహనదారులు, ప్రజలు, కళాశాల విద్యార్థులు పొగ మంచు కారణంగా ఇబ్బంది పడ్డారు. ఉదయం 9 గంటలకు పొగ మంచు తేరుకోవడంతో వాహనాలు ఇబ్బంది లేకుండా వెళ్లాయి. ప్రజలు ఎవరి పనులు వారు చేసుకున్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు బాలుర వసతి గృహ విద్యార్థుల ఎంపిక

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర వసతి గృహ విద్యార్థులు ఎంపికైనట్లు బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత చెప్పారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించి, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్కే గ్రూప్ సీఈవో జైపాల్ రెడ్డి మెమెంటోను బహూకరించారు. అనంతరం బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధికారులు ఉన్నారు

## బిఆర్ఎస్ మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన తాజా మాజీ సర్పంచులను సోమవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనందున, తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెలుతారని ఉద్దేశంతో ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ఇప్పటివరకు తమకు రావలసిన పాత బకాయిలు రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. తమను అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాజీ సర్పంచులు నాగర్తి పోతిరెడ్డి, జనగామ శ్రీనివాస్, మధు మోహన్ రెడ్డి, కందడి రమేష్ రెడ్డి, రాజిరెడ్డి, సత్తురీరి రాజలింగం లను అదుపులోకి తీసుకున్నారు

